# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.11.08.2025.

## తప్పిపోయిన బాలుడిని సురక్షితంగా తల్లి చెంతకు చేర్చిన ఎన్.టి.ఆర్.జిల్లా శక్తి టీం బృందాలు...

**అతి తక్కువ సమయంలో బాలుడిని తల్లివద్దకు చేర్చిన మహిళా పి.ఎస్. అధికారులు మరియు సిబ్బంది.**

మహిళలు మరియు బాలికల యొక్క రక్షణ కొరకు కల్పించబడుతున్న మహిళా చట్టాలను గురించి మహిళలకు, విధ్యార్ధినీ విధ్యార్ధులకు శక్తి యాప్, అత్యవసర సేవలైన కీలకమైన టోల్-ఫ్రీ నెంబర్ లపై విస్తృతంగా అవగాహన కల్పించడమే లక్ష్యంగా నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారి ఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్ గారు, గారి పర్యవేక్షణలో ఎన్.టి.ఆర్. పోలీసు కమిషనరేట్ పరిదిలోని శక్తి టీం బృంధాలు, మహిళా పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి నగరంలోని వివిధ ప్రదేశాలలో మహిళలకు మరియు బాలికలకు వారి రక్షణకు కల్పించబడిన మహిళా చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది.

ఈ నేపధ్యంలో ది.**11.08.2025** తేదీన మధ్యాహ్నం సమయంలో శక్తి బృంధం మహిళా పి.సి.లు 3260 ఎస్ కే బి బి శైలజ మరియు 3735 అనూష అను వారు పి.ఎన్.బి.ఎస్. ఏరియాలో మహిళాలకు మహిళా చట్టాలపై, శక్తి యాప్ లపై అవగాహన కల్పిస్తున్న సమయంలో ఒక బాలుడు తప్పిపోయి ఆ ఏరియాలో తిరగడాన్ని గమనించి

సదరు బాలుడిని ఆపి వివరాలు అడుగగా తల్లి పేరు మాత్రమే చెప్పుతూ అడ్రెస్ చెప్పలేకపోతుండటంతో చుట్టుపక్కల విచారించిన ఎవ్వరూ తెలియదు అని చెప్పడంతో వెంటనే పై అధికారులకు సమాచారం అంధించి మహిళా పోలీసు స్టేషన్ కు తీసుకువచ్చినారు.

మహిళా పి.ఎస్. ఇన్స్పెక్టర్ శ్రీమతి వాసవి గారు సదరు బాలుడిని కూర్చోపెట్టి వివరాలు అడుగగా తల్లి పేరు చెప్పినాడు, ఎక్కడకి వచ్చారు అని అడుగగా హాస్పిటల్ కి వచ్చినట్లు తెలుసుకుని పాత ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి విచారించి సదరు బాలుడి తల్లికి క్షేమంగా అప్పగించడం జరిగింది. అతి తక్కువ సమయంలో బాలుడిని అతని తల్లి వద్దకు క్షేమంగా చేర్చడం జరిగింది.

ఈ క్రమంలో బాలుడి తల్లి మాట్లాడుతూ.....తన భర్త చనిపోయినట్లు, విజయవాడ చిట్టినగర్ ఏరియాలో తన ముగ్గురు పిల్లలతో జీవిస్తున్నట్లు, పిల్లల్లో ఇద్దరు పిల్లలకు అనారోగ్యం కారణంగా పాత ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి చికిత్స చేయిస్తున్న క్రమంలో తనతో పాటు ఉన్న రెండవ బాబు (5 సం.) కనిపించక పోవడంతో చుట్టుపక్కల విచారించి ఏం చెయ్యాలో తెలియని సమయంలో విజయవాడ శక్తి బృంధం వారు బాబుని తీసుకువచ్చి అప్పగించినందుకు పోలీసు వారి మేలు మరువలేనని కృతజ్ఞతలు తెలిపింది.

ఈ నేపధ్యంలో సదరు శక్తి బృంధం మహిళా పి.సి.లు 3260 ఎస్ కే బి బి శైలజ మరియు 3735 అనూష లను అధికారులు అభినంధించారు.

@@@@